క్లుప్తంగా

బండ్లమ్మకు సారె పెట్టిన కొత్తపాలెం మహిళలు



పిట్టలవానిపాలెం: మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖి అమ్మ వారికి కొత్తపాలెం గ్రామం తరుపున మహిళలు ఆషాఢం సారెను శుక్రవారం సమర్పించారు. మాజీ సర్పంచ్ దోమ వెంకట సుబ్బమ్మ, దేవ స్థానం ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ దోమ నాగేశ్వ రరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, అమ్మవారిని దర్శించుకున్నారు. చీర, జాకెట్, మట్టి గాజులు, పండ్లు, స్వీట్లు, చలివిడి, పలు రకాల పిండి వంటలను అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటా ఆషాఢ మాసంలో అమ్మవారికి సారె సమర్పిస్తు న్నట్లు తెలిపారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ



బాపట్ల: గర్భిణులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్య క్షుడు కోళ్లపూడి ఉపేంద్ర గుప్తా పేర్కొన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్‌లో 30 మంది గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఉపేంద్ర గుప్తా మాట్లాడుతూ ఆకు కూరలు, పాలు, గుడ్లు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి వేజెండ్ల శ్రీనివాసరావు, డాక్టర్ త్రివేణి, కొల్లా శ్రీనివా సరావు, ఏలూరి హరిబాబు, జిట్టా శ్రీనివా సరావు, జాగర్లమూడి లక్ష్మి, డాక్టర్ వీర రాఘవయ్య, ఎస్కె మస్తాన్‌వలి, తోట కృష్ణ, ఎస్.రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ మంచి నీరు లక్ష్యం

పిట్టలవానిపాలెం: మండలంలోని భవనంవా రిపాలెం గ్రామ సచివాలయంలో సర్పంచ్ మోదుగుల శివనాగేశ్వరి అధ్యక్షతన గ్రామ సభ శుక్రవారం నిర్వహించారు. గ్రామ కార్యదర్శి వసుంధర లక్ష్మి మాట్లాడుతూ చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్ది, ప్రతి ఇంటికీ రక్షిత మం చి నీటిని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు మోదుగుల శంకర్‌రెడ్డి, వీఆర్వో సర్వోత్తమ రావు ఉన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

బాపట్ల: సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేం దుకు నూతన బ్రాంచ్‌లను ప్రారంభిస్తు న్నామని హైదరాబాద్ జోనల్ హెడ్ ధారా సిం గ్ నాయక్ పేర్కొన్నారు. బాపట్లలోని సూర్య లంక రోడ్డులో 5,181 శాఖను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ధారా సింగ్ నాయక్ మాట్లాడుతూ బ్యాంకు డిపాజిట్ స్కీమ్స్‌తో పాటు రిటైల్, అగ్రికల్చర్, పొదుపు గ్రూపుల రుణాలు, ప్రభుత్వ అనుబం ధ స్కీమ్స్‌ను అమలు చేస్తామని చెప్పారు. ప్రారంభోత్సవంలో రీజినల్ హెడ్ ఇ.వెంకటేశ్వ రరావు, వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ ప్రస న్నరాణి, బ్యాంకు చీఫ్ మేనేజర్ బి.కె.ప్రసాద్, బ్రాంచి మేనేజర్ ఆర్.మణి మేఘాలై తదిత రులు పాల్గొన్నారు.

చెరుకుపల్లి తహసీల్దారు బాధ్యతల స్వీకరణ



చెరుకుపల్లి: మండల తహసీల్దారుగా సీహెచ్ పద్మావతి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రేపల్లె ఆర్డీఓ కార్యల యంలో ఏవోగా ఆమె విధులు నిర్వహిస్తున్నారు. ఎన్నికల నేపథ్యం లో ఇక్కడ తహసీల్దారుగా పనిచేసిన టి.బ్రహ్మం గతంలో తను పనిచేసిన ఉలవపా డుకు బదిలీపై వెళ్లారు. నూతన తహసీల్దారు పద్మావతిని కార్యలయ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలసి, అభినందనలు తెలిపారు.

కార్యాలయానికి సరైన దారేదీ..

- అధ్వానంగా అమర్తలూరు ఐసీడీఎస్ కార్యాలయం రోడ్డు
- వర్షం పడితే నడవడం నరకం
- సిబ్బందికి, మహిళలకు తప్పని పాట్లు
- శిథిలావస్థలో విరిగిపడేలా ప్రహరీ



అధ్వానంగా ఉన్న ఐసీడీఎస్ కార్యాలయం రోడ్డు

అమర్తలూరు(వేమూరు): అమర్తలూరు మండల కేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం రోడ్డు అధ్వానంగా ఉంది. వర్షం పడితే ఇక్కడ నడవలేని పరిస్థితి నెలకొంటుంది. 70 మీటర్లున్న ఈ దారిలో వర్షాకాలం కార్యాలయానికి చేరుకో వడానికి సిబ్బంది, మహిళలు పడుతున్న పాట్లు అన్నీ ఇన్నీ కావు. ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అమర్తలూరుతో పాటు వేమూరు, కొల్లూరు, భట్టిప్రోలు, చుండూరు మండలాల్లో 308 అంగన్ వాడీ కేంద్రాలున్నాయి. అందులో ఒక మినీ సెం టర్ ఉంది. కార్యాలయం సొంత భవనమైనప్పటి కీ.. సరైన వసతులు లేకపోవడంతో సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లకు ఇబ్బం దికరంగా మారింది. రోడ్డుకు ఇరువైపులా శిథిలా వస్థలో ఉన్న గోడలు ప్రాణ భయాన్ని కలిగిస్తుం టాయి. దీనికి తోడు విష సర్పాల భయం నిత్యం మహిళలను వెంటాడుతుంటోంది. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టిం చుకోలేదని కొందరు చెప్తున్నారు.

18 ఏళ్లుగా ఇదే దుస్థితి..

అమర్తలూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం భవనాన్ని ప్రభుత్వ నిధులతో 2006లో నిర్మిం చారు. రోడ్డు వేయడం మాత్రం మరిచారు. అప్పటి నుంచి కార్యాలయానికి వచ్చే మహిళలు, అధికారులు నానావస్థలు పడుతున్నారు. 308 మంది అంగన్ వాడీ కార్యకర్తలు ఇదే మార్గంలో వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి రావాల్సి ఉంటుంది.

త్వరలో రోడ్డు వేస్తారు



అధ్వానంగా ఉన్న రోడ్డు దుస్థితిని పంచాయతీ అధి కారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలో రోడ్డు వేయడం జరుగుతుంది. గతంలో కూడా ఈ సమస్యను పంచాయతీ అధికారులకు వివరించాం.

– జి.విజయలక్ష్మి, ఐసీడీఎస్ అధికారి, అమర్తలూరు

వీర సైనికులకు ఘన నివాళి



వీర జవానులకు నివాళులర్పిస్తున్న అధికారులు

భట్టిప్రోలు: కార్గిల్ 'విజయ దివస్'ను శుక్రవారం మండల సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహిం చారు. యుద్ధంలో అసువులు బాసిన వీర సైనికు లకు నివాళులర్పించారు. సమాఖ్య ఏపీఎం జి. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ 1999 జూలై 26న భారత సైనికులు పాకిస్తాన్ సైనికులతో పోరాడి సాధించిన గొప్ప విజయమని తెలిపారు. ఈ కార్య క్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ సీహెచ్ జలజ, కోశాధికారి కట్టా జ్యోతి, సీసీలు రజనీకుమా రి, డి.హనోకు, సాంబయ్య, స్త్రీ నిధి మేనేజర్ అశోక్, ఎఫ్ఏ లుక్కా శివ గంగ, స్వయం సహాయక సం ఘాల మహిళలు, యానిమేటర్లు, వీఆర్వోలు తది తరులు పాల్గొన్నారు.

వెల్లటూరులో శిక్ష సప్తాహం పరిశీలన



విద్యార్థులకు బోధిస్తున్న తీరును పరిశీలిస్తున్న ఎంఈఓ నీలం దేవరాజు

వెల్లటూరు(భట్టిప్రోలు): మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శిక్ష సప్తాహ కార్యక్ర మంలో భాగంగా శుక్రవారం ఐఎఫ్‌టీ ప్యానల్ ద్వారా విద్యార్థులకు బోధిస్తున్న తీరును ఎంఈఓ నీలం దేవరాజు పరిశీలించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో పాఠాల బోధన, ట్యాబ్‌లను విద్యార్థులు ఎలా ఉపయోగిస్తున్నారో ఆయన అడిగి తెలుసుకున్నారు. ఎంఈఓ మాట్లాడుతూ 21వ శతాబ్దం విద్యా బోధనలో నూతన సాంకేతిక పరిజ్ఞానం అనేది చాలా కీలకమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు నూతన పద్ధతుల ద్వారా బోధిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు కె.అరుణకుమారి, ఉపాధ్యాయులు జి.మురళీమోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

చిరస్మరణీయులు ప్రగడ కోటయ్య



కోటయ్య విగ్రహానికి చేనేత సంఘీయుల నివాళి

భట్టిప్రోలు: చేనేత రంగ అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు ప్రగడ కోటయ్య చిరస్మరణీ యులని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రగడ కోటయ్య 110వ జయంతి శుక్రవారం నిర్వహిం చారు. స్థానిక రథం సెంటర్‌లోని కోటయ్య విగ్ర హానికి చేనేత సంఘీయులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. రాజకీయాల్లో నైతిక విలువలకు ప్రాధాన్యతనిచ్చి, ఆచార్య ఎన్జీ రంగా ఆశయాలు, ఆదర్శాలకు ప్రభావితులయ్యా రన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు టి.ఉదయభాస్కరి, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చియ్యశాస్త్రి, ఎంపీటీసీ సభ్యురాలు కొతరపు పద్మావతి, చేనేత సంఘీయులు వంగర నాగేశ్వర రావు, రామనాథం రామకృష్ణ, ఒగ్గి హనుమంత రావు, టి.బాలాజి, టి.శ్రీధర్, కె.లోకానంద్, కె.రా మారావు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ సమతుల్యత



విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేస్తున్న బ్యాంక్ సిబ్బంది

కొల్లూరు: పర్యావరణ సమతుల్యత మొక్కల పెం పకం ద్వారానే సాధ్యపడుతుందని యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఇందిర సరోజిని పేర్కొన్నారు. శుక్రవారం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సాయి వాసవి విద్యా సంస్థల విద్యార్థు లకు వివిధ రకాల 200 మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాలుష్య రహిత సమాజం ఏర్పడటానికి మొక్కలు పెంపకం కీలకమన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా సం స్థల డైరెక్టర్ ఉప్పు శ్రీనివాసరావు, విశ్రాంత వ్యాయామోపాధ్యాయుడు గుమ్మడి రామ్మోహన రావు, బ్యాంక్ సిబ్బంది సూరిబాబు, బెన్ శ్యామ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరి నారుమడిలో సస్యరక్షణ చేపట్టాలి



నగరం: వరి నారుమళ్లలో రైతులు తగిన సస్య రక్షణ చేపట్టాలని వ్యవసాయశాఖ మండలా ధికారి వి.రమేష్‌బాబు చెప్పారు. మండలం లోని తాడివాకవారిపాలెంలో శుక్రవారం వరి నారుమడులను ఆయన సందర్శించారు. రైతు లకు తగిన సూచనలు, సలహాలు అందిం చారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఐదు సెంట్ల నారుమడికి 12 నుంచి 14 రోజుల వ్యవధిలో రెండు కిలోల యూరియా, భాస్వ రం, పోటాష్ కేజీ చొప్పున వేయాలన్నారు. విత్తనాలను ఆథరైజ్డ్ డీలర్ల వద్దనే కొనుగోలు చేసి, తప్పనిసరిగా బిల్లులు తీసుకొవాలని తెలిపారు. గ్లైఫైల్ పురుగు మందు నిషేధిం చబడిందని వెల్లడించారు. ఏఈఓ శ్రీనివాస్, వీఏఏలు పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై అవగాహన సదస్సు



వేమూరు: బాలికలపై జరుగుతున్న దాడుల నుంచి పోక్సో చట్టం రక్షణ కల్పిస్తుందని ప్రధా నోపాధ్యాయురాలు పద్మజ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యా ర్థులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వ హించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజరు శాంతి శ్రీ మాట్లాడుతూ బాల్య వివాహాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాలికలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. ప్రాజెక్టు పరిధిలోని ప్రభుత్వ, జెడ్పీ ఉన్నత పాఠశా లల్లో చదువుతున్న బాలికలకు బాల్య వివా హాల నివారణ, పోక్సో చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మాధవి, మహిళా పోలీసులు శ్రావణి, పవిత్ర, కీర్తన పాల్గొన్నారు.

చేనేత రంగానికి కోటయ్య సేవలు ఎనలేనివి



ప్రగడ కోటయ్య విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పిస్తున్న సంఘం నాయకులు

రేపల్లె రూరల్: చేనేత రంగానికి ప్రగడ కోటయ్య అందించిన సేవలు ఎనలేనివని రేపల్లె చేనేత సహ కార సంఘం అధ్యక్షుడు పట్టెం శ్రీనివాసరావు పేర్కొన్నారు. చేనేత పితామహుడు ప్రగడ కోటయ్య 109వ జయంతిని పట్టణంలోని చేనేత సహకార సంఘం కార్యాలయ ఆవరణలో శుక్ర వారం నిర్వహించారు. పద్మశాలీయ సంఘాల నాయకులు కోటయ్య విగ్రహానికి నూలు మాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివా సరావు మాట్లాడుతూ చేనేత కార్మికుల కోసం పరిత పించిన మహోన్నత వ్యక్తి, చేనేత సూర్యుడు కోటయ్య అని కొనియాడారు. ఆయన సేవలను ప్రతి చేనేత కార్మికుడు స్మరించుకోవాల్సిన అవ సరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునగాల నాగేశ్వరరావు, ఆర్‌వీ కాశేశ్వ రరావు, జీఎస్ నాగరాజు, ఆర్.శ్రీనివాసరావు, ఎ.రాంబాబు, ఎ.రెడ్డియ్య, లీలాకృష్ణ, చాముండీ ప్రసాద్, జీవనజ్యోతి, అరుణశ్రీ దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏడీఏ లక్ష్మి

పిట్టలవానిపాలెం: భూసార పరీక్షల గురించి విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని బాపట్ల ఏడీఏ లక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని ఖాజీపాలెం మంతెన సుబ్బరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు భూసార పరీక్ష లపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని ఆత్మ, వ్యవసాయ శాఖలు సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ భూసార పరీ క్షల వల్ల భూమిలో ఎరువుల మోతాదు ఏ మేర ఉం దో తెలుసుకోవచ్చన్నారు. తద్వారా అవసరం మేరకే ఎరువులు వినియోగించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డీడీఏ సునీత, ఏఓలు వెం కటేష్, రాజవంశీ, మండల వ్యవసాయాధికారి సత్యానంద్, ఏఈఓలు శేషమ్మ, సుదర్శనరావు, వీఏఏలు షాలెంరాజు, జాన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ది బెస్ట్ ఇండియా



ప్యారిస్ ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారులు పతకాల పంట పండించాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. శుక్రవారం నుంచి ప్రారంభమైన ఒలిం పిక్స్‌లో మన క్రీడాకారులు విజయం సాధించాలని అమర్తలూరు మండల కేం ద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠ శాల విద్యార్థులు ఆల్ ది బెస్ట్ చెప్పారు. భారత దేశం నమూనాగా ఏర్పాటై..తమ అభిమానం చాటుకున్నారు.

– అమర్తలూరు(వేమూరు)

ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటాలి



పెరవలి(వేమూరు): ప్రభుత్వ కార్యాలయ ఆవర ణల్లో మొక్కలు నాటడంతో ఆహ్లాదకర వాతావ రణం ఏర్పడుతుందని ఎంపీడీఓ జి.వి.ఎస్ శేషగిరి రావు పేర్కొన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇం డియా సౌజన్యంతో మండలంలోని పెరవలి జెడ్పీ ఉన్నత పాఠశాల, మండల ఆరోగ్య కేంద్రం ఆవర ణంలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సంద ర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ప్రజా ప్రతి నిధుల సహకారంతో ప్రతి ప్రభుత్వ కార్యాలయం లో మొక్కలు నాటాలని ఆయన కోరారు. బ్రాంచ్ మేనేజరు సురేష్, ప్రధానోపాధ్యాయురాలు సరోజి ని, డాక్టరు సురేష్, బండారు సూర్య నారాయణ, దాది లక్ష్మీనారాయణ, శేషగిరిరావు, చీరాల విష్ణు, గొపిశెట్టి ఆదినారాయణ, గోడపాటి బాలాజీ పాల్గొన్నారు.

సమైక్యతను చాటిన ఐలవరం విద్యార్థులు



యోగా ప్రదర్శిస్తున్న ఐలవరం విద్యార్థినులు, ఉపాధ్యాయుడు హరికృష్ణ

ఐలవరం(భట్టిప్రోలు): మండలంలోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం న్యూ ఢిల్లీలోని సీబీఎస్‌సీ ప్రభుత్వ పాఠశాల (బుల్‌బులీఖానా) విద్యార్థులతో వర్చు వల్‌గా భేటీ అయ్యారు. ఢిల్లీ పాఠశాల విద్యార్థుల నృత్యం, భగత్‌సింగ్‌పై రూపకం ప్రదర్శించారు. ఐలవరం విద్యార్థులు ప్రతిగా కూచిపూడి నృత్యం , యోగాను ప్రదర్శించారు. ఇరు పాఠశాలల విద్యార్థినులు జాతీయ గీతాన్ని ఆలపించారు. ఢిల్లీ పాఠశాల ఉపాధ్యాయురాలు హస్నీత్ కౌర్, ఐలవరం హైస్కూల్ ఆంగ్లోపాధ్యాయులు పచ్చారు హరికృష్ణ ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మాచర్ల మోహన్‌రావు పర్యవేక్షించారు.

గడ్డి మందు తాగి వృద్ధుడి మృతి

వేమూరు: గడ్డి మందు తాగి పాముల పాటి శివ రామ కృష్ణ(90) అనే వృద్ధుడు మృతి చెందాడు. పోలీసు కథనం మేరకు.. జంపని గ్రామానికి చెం దిన పాముల పాటి శివరామ కృష్ణ అనారోగ్యం తో కొంత కాలం నుంచి బాధపడుతున్నాడు. భార్య లేదు, పిల్లలు కూడా అందు బాటులో లేరు. దీంతో మానసిక వేదనతో గురువారం గడ్డి మందు తాగాడు. చుట్టు పక్కల వారు గమనిం చి, అతనిని తెనాలి ప్రభుత్వం వైద్యాశాలకు తరలించారు.

వైద్య చికిత్స పొందుతూ అతను మృతి చెంది నట్లు ఇన్‌చార్జి ఎస్‌ఐ రవీంద్ర తెలిపారు. శుక్రవారం పోస్టుమార్టం చేసి, కుటుంబ సభ్యు లకు మృత దేహాన్ని అప్పగించినట్లు తెలిపారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న మజుందార్

బాపట్ల: ప్రకృతి వ్యవసాయశాఖలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరిం చాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ మజుందార్ పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయశాఖలో పని చేస్తున్న మాస్టర్ ట్రైనర్ల సమస్యలపై ప్రత్యేక సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లకు వేతనాలు విడుదల చేయా లని, వారి సమస్యలను పరిష్కరించాలని మజుందార్ డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర నాయకులు ఎ.ప్రసాదు, వి.వెంకటే శ్వర్లు పాల్గొన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్య క్షుడిగా సీసీహెచ్ మజుందార్, అధ్యక్షులుగా ఎన్.సుధాదేవి, ఉపాధ్యక్షులుగా డి.నాగరా జు, కె.ఆదిలక్ష్మి, ఎస్.శివ నాగేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శిగా వి.వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులుగా జి.జ్యోతి, ఎం.వ జ్రమ్మ, సీహెచ్ లక్ష్మీనారాయణ, కోశాధికారిగా సీహెచ్ సిమోన్‌ను ఎంపిక చేశారు.

ముద్ద చర్మ వ్యాధికి టీకా వేయించాలి

పశు సంవర్ధక శాఖ జేడీ హనుమంతరావు



ఆవుదూడకు టీకా వేస్తున్న జేడీ హనుమంతరావు

కర్లపాలెం: పశువులలో వచ్చే ముద్ద చర్మ వ్యాధి నివార ణకు సకాలంలో టీకాలు వేయాలని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరక్టర్ ఎం.హనుమంతరావు తెలిపారు. కర్ల పాలెం పశువైద్యశాలను ఆయన శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం సమ్మెటవారిపాలెంలో జరు గుతున్న పశువులకు టీకా వేసే కార్యక్రమాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ సంక్షేమ పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించాలని పశు వైద్యురాలు డాక్టర్ రేచల్ దివ్యకు సూచించారు. ప్రధానంగా పశువుల షెడ్ల నిర్మాణానికి ఇస్తున్న సబ్సిడీని వివరించి, మినీ గోకులాల పథకాన్ని అర్హులైన రైతులు వినియోగించుకునే విధంగా తగిన చర్యలు తీసుకో వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరక్టర్ టి.శంకర్‌రావు, పశువైద్య సిబ్బంది ఉన్నారు.